క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక

మోత్కూరు : మండలంలోని సదర్శాపురం గ్రామానికి చెందిన అడ్వకేట్ పర్రెపాటి యుగేంధర్ బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. యుగేంధర్‌కు కండు వాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సంచార పశువైద్యశాల అంబులెన్స్ తనిఖీ

భువనగిరి : సంచార పశువైద్యశాల అంబులెన్స్‌ను బుధవారం ప్రాజెక్టు హెడ్ బాగిష్ మిశ్రా, జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్‌లు తనిఖీ చేశారు. వాహనంలో ఉన్న మందులను పరిశీలించి వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. మూగ జీవాలకు సకాలంలో వైద్య సేవలందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రజిని, పారావేట్ నవ్య, కెప్టెన్ జంగయ్య, పరుశురాములు ఉన్నారు.

చీర ఐలమ్మకు నివాళి



ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం మాతృమూర్తి చీర ఐలమ్మ మృతి చెందింది. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట కానుగు బాలరాజ్ గౌడ్, బీరయ్య పాల్గొన్నారు.

గోవులు తరలిస్తున్న వాహనం పట్టివేత

చౌటుప్పల్ : అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని బుధవారం మండల పరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఒరిస్సా నుంచి హైదరాబాద్ ప్రాంతంలోని ఓ కబేళాకు వీటిని తరలిస్తున్నారు. వాహనంలో 13గోవులు, 49ఎద్దులు ఉండగా మరో కోడె దూడ మృతి చెందింది. వాహనాన్ని స్వాధీనం చేసుకుని గోవులు, ఎద్దులను గోశాలకు తరలించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్‌కు చెందిన వాహన యజమాని నరేందర్‌రెడ్డి, క్లీనర్ మల్లేశంపై కేసు నమోదు చేసినట్లు సీఐ దేవేందర్ తెలిపారు.

చేగువేరా జయంతి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం చేగువేరా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తాపుల అఖిలాష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, పుట్ట రమేష్, నాయకులు ఎండీ వాహబ్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరు మత్స్యపారిశ్రామిక సొసైటీ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బైరబోయిన నరసింహ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా పోతుల మత్స్యగిరి, కార్యదర్శిగా పోతుల భగవంతం, డైరెక్టర్లుగా భైరబోయిన భాస్కర్, బైరబోయిన లింగస్వామి, బైరబోయిన వీరస్వామి, బైరబోయిన రమేష్, క్రిష్ణ, ఆంజనేయులు ఎన్నికయ్యారు. రజనీకాంత్‌రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ప్రమాణస్వీకారం అనంతరం నూతనకమిటీకి బాధ్యతలను అప్పగించారు.

రైతులకు అవగాహన

భువనగిరి : మండలంలోని చందుపట్ల గ్రామంలోని రైతు వేదికలో బుధవారం వరి సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వివిధ మండలాలకు చెందిన రైతులకు మినికిట్స్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మోటకొండూరు, రాజాపేట, భువనగిరి మండలాలకు చెందిన ఏడీ, ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

మోత్కూరు : రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు పల్లపు లెవి, చిప్పలపల్లి సోమన్న, సాయిబాబా, వినోద్, సందీప్, సంగీత, ప్రవళిక, నిఖిల్, దీపిక పాల్గొన్నారు.

తప్పిపోయిన చిన్నారుల కోసం పోలీసుల గాలింపు

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలోని పౌల్ట్రీఫాంలో పనిచేసే పిట్టల యాదమ్మ కుమారులు విజయ్ (15) చరణ్ (09) మంగళవారం తప్పిపోయారు. తల్లి యాదమ్మ బుధవారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తప్పిపోయిన పిల్లల కోసం తుర్కపల్లి పోలీసులు పలుచోట్ల గాలింపు చర్యలు చేపట్టారు. వివిధ మండలలతో పాటు చుట్టుముట్టు సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇంటి నుంచి టీవీఎస్‌ఎక్సెల్ మోటర్ సైకిల్ తీసుకొని వెళ్లిన ఇద్దరి సోదరుల లాచూకీ ఇప్పటి వరకు లభించలేదు.

దశాబ్దాల కల సాకారం

- సుద్దాల- పల్లెపహాడ్ బ్రిడ్జి పనులు పూర్తి
- నేడు ప్రారంభించనున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



ప్రారంభానికి సిద్ధమైన సుద్దాల - పల్లెపహాడ్ బ్రిడ్జి

గుండాల: మండలంలోని సుద్దాల- పల్లెపహాడ్ గ్రామాలను కలుపుతూ బిక్కేరు వాగుపై నిర్మించిన బ్రిడ్జి పూర్తికావడంతో ఆయా గ్రామాల దశాబ్దాల కల సాకారమైంది. వర్షాకాలం వచ్చిందంటే ఈ వాగు పొంగి గ్రామ రైతులు, గీత కార్మికులు నానా అవస్థలు పడేవారు. పక్క గ్రామాలైన పారుపల్లి, పల్లెపహాడ్, ఇతర గ్రామాలకు వెళ్లాలన్నా ఇబ్బందులు పడేవారు. రైతులు వ్యవసాయ పనులకు వెళ్లాలన్నా ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని వాగు దాటేవారు. బిక్కేరు వాగు పారినప్పుడు రైతులు వాగు అవతలికి వెళ్లాలంటే మోటకొండూర్, మోత్కూరు గ్రామాల మీదుగా సుమారు 30 కి.మీ. దూరంతో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి పశువులను కాపాడుకునే వారు. బ్రిడ్జి లేక నీటి ప్రవాహానికి వాగు పక్కనే ఉన్న రైతుల పొలాలు కోతలకు గురయ్యేవి. ఆత్మకూరు(ఎం), మోటకొండూర్ మండలాలకు, చుట్టు ప్రక్కల గ్రామాలకు వెళ్లేందుకు కూడా వీలు లేకపోయేది. గతంలో బిక్కేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని గత తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో సుద్దాల గ్రామ ప్రజలు, నాయకులు ప్రజాప్రతినిధులకు ఎన్నో వినతి పత్రాలు అందించారు. నిరాహార దీక్షలు చేపట్టారు. ఎట్టకేలకు బ్రిడ్జి నిర్మాణం కావడంతో తమ సమస్యలు తీరాయని ఈ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. బ్రిడ్జితోపాటు దాని కింద డైక్స్ నిర్మించడంతో నీటి ప్రవాహం ఆగి భూమిలోకి కొంత నీరు ఇంకడంతో భూగర్భ జలాలు పెరిగేందుకు అవకాశం ఉండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రూ.14.50 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు..

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2016లో స్థానిక ఎమ్మెల్యే మొదటగా రూ.4.75 కోట్ల నిధులు మంజూరు చేయించారు. అప్పటి మంత్రులైన జూపల్లి కృష్ణారావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఈ పనులకు శంకుస్థాపన చేశారు. బ్రిడ్జితో పాటు డైక్స్‌కు నిధులు సరిపోకపోవడంతో 2022లో రూ.9.75 కోట్ల నిధులను మంజూరు చేయించి పనులు పూర్తి చేశారు. సుమారు రూ.14.50 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేశారు. దశాబ్దాల కలను సాకారం చేసినందుకు సుద్దాల-పల్లెపహాడ్ ప్రజలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల పోరాట ఫలితమే..



ప్రజల పోరాట ఫలితమే ఈ బ్రిడ్జి నిర్మాణమైంది. సుద్దాల ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. గతంలో ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ తెలంగాణ ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్ష సాకారమైంది. సుద్దాల- పల్లెపహాడ్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.14.50 కోట్లు కేటాయించి పూర్తి చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతకు కృతజ్ఞతలు.

– గడ్డమీది పాండరి, మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్

నేడు ప్రారంభం

గుండాల : మండలంలోని సుద్దాల-పల్లెపహాడ్ గ్రామాల మధ్య బిక్కేరు వాగుపై నిర్మించిన వంతెనను గురువారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించనున్నట్లు ఎంపీపీ తాండ్ర అమరావతి తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వంతెన ప్రారంభోత్సవానికి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, శ్రీనివాస్, ఉప్పలయ్య, రాములు, దయాకర్ ఉన్నారు.

కనులపండువగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



రామన్నపేట : పూజలు చేస్తున్న ఎంపీ

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామ శివారులో స్వర్ణగిరిపై నూతనంగా నిర్మించిన దేవాలయంలో సీతారామచంద్రస్వామి, లక్ష్మణమూర్తి, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీతిదండి అష్టాక్షరీ సంపత్‌కుమార్ రామానుజజీయర్ స్వామి కరకమలములచే, యాదగిరిగుట్ట విశ్రాంత ప్రధానార్చకులు కారంపూడి నరసింహాచార్యుల పర్యవేక్షణలో యంత్రస్థాపన చేశారు. యంత్రస్థాపన అనంతరం విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం సీతారాముల శాంతి కల్యాణాన్ని జరిపించారు. భక్తులకు అన్నదానం చేశారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తా: ఎంపీ

రామన్నపేట, నార్కట్‌పల్లి, చిట్యాల మండలాల కూడలిగా ఉన్నటువంటి స్వర్ణగిరిని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షుడు ఉంద్ర లింగారెడ్డి, సభ్యులు ఉంద్ర నరేందర్‌రెడ్డి, మమత సర్పంచ్‌లు మాదాసు చంద్రశేఖర్, నూకల శంకర్, మల్లేష్, ఎంపీటీసీ ఉంద్ర భాగ్యమ్మ, కనకమ్మ, సైదులు, చింత దేవమ్మ, ఊశయ్యగౌడ్, భూపాల్‌రెడ్డి, పరమేష్ పాల్గొన్నారు.

సాగునీరందించడమే లక్ష్యం

రాజాపేట : ఆలేరు నియోజకవర్గానికి సాగనీరందించడమే లక్ష్యమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు 15వ ప్యాకేజీ కింద తుర్కపల్లి, రాజాపేట మండలాలకు గోదావరి జలాలు అందించే లక్ష్యంగా చేపట్టిన ప్రధాన కాల్వ పనులు 5 కిలో మీటర్లు పూర్తయ్యాయని, 40 కిలో మీటర్లు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. కాల్వ ద్వారా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని రామోస్కుంట, రాజాపేట మండలం నర్సాపూర్‌లోని మైసమ్మకుంట, చెలాయికుంట, తిరుమలకుంట, మల్లగూడెంలోని మల్లె చెరువు, పాముకుంట, జాల, కుర్రారం పాత చెరువుల్లోకి సమృద్ధిగా గోదావరి జలాలు అందనున్నాయి.

కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

రాజాపేట : కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ డిమాండ్ చేశారు. ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధ్రువీకరణ పత్రాలు అందక రూ.లక్ష ఆర్థికసాయానికి దరఖాస్తు చేసుకోలేకపోతున్నారన్నారు. అనంతరం తహసీల్దార్ రవి కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మహేష్, యాదగిరి, జానకీరాములు, వెంకటేశ్, సుధాకర్, రాజేష్, నాగరాజు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



భూదాన్‌పోచంపల్లి : కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

భువనగిరి : భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఇంటి ఐటి దాడులు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద బుధవారం ప్రధాని నరేంద్రమోదీ, కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కుట్రతోనే ఐటీ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ మళ్లీ సీఎం కావడంతో పాటు శేఖర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్లు గోమారి సుధాకర్‌రెడ్డి, ఖాజా అజీమొద్దీన్, నాయకులు ఇస్మాయిల్, రహీం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాసం ఎదుట..

ఐటీ అధికారుల తీరును నిరసిస్తూ హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసం ఎదుట భువనగిరికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు నిరసన తెలిపారు. సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీజేపీ కుట్ర పూరితంగానే దాడులకు పాల్పడుతుందన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి తిరిగి గెలవడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కోల్పుల అమరేందర్, బీఆర్‌ఎస్ నాయకులు కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఇంటిపై ఐటీ దాడులను నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మచ్చలేని నాయకుడిగా ఎదుగుతున్న ఎమ్మెల్యేపై రాజకీయంగా ఎదుర్కోలేక కేంద్ర ప్రభుత్వం ఐటీ దాడులు చేయిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, నోముల మాధవరెడ్డి, మల్లేశ్, సీత శ్రవన్, యాదగిరి, కల్యారి శ్రీకాంత్, సెట్టి శ్రీనివాస్, శ్యామ్, తంగెల్ల దశరథ, సత్యనారాయణ, దోర్నాల గణేశ్ పాల్గొన్నారు.

బీబీనగర్: భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఇంటిపై ఐటీ దాడులను నిరసిస్తూ బుధవారం బీఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళిరెడ్డి, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మీశ్రీనివాస్, రవికుమార్, నాయకులు రాచమల్లు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, సత్యనారాయణ, రమేష్, నగేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగంలో దేశానికే తెలంగాణ ఆదర్శం

- జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి



భువనగిరి : మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, పక్కన కలెక్టర్ పమేలా సత్పతి



రామన్నపేట : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

భువనగిరి : వైద్యరంగంలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పథకం అందని ఇల్లు లేదన్నారు. జిల్లా కేంద్రంలో డయాలసిస్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. త్వరలోనే టీ హబ్‌ను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆలేరు, చౌటుప్పల్‌లోని ఆస్పత్రిలో 100 పడకల ఆస్పత్రిగా ఏర్పాటు చేసుకోవడంతో పాటు జిల్లాలోని 80 ఆరోగ్య సబ్ సెంటర్ల భవనాలను రూ. 20 లక్షలతో నిర్మించుకున్నామని తెలిపారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమ వైద్య సేవలంచినందుకుగాను 12 ఆరోగ్య కేంద్రాలకు ప్రశంస పత్రాలను అందుకోవడం జరిగిందని చెప్పారు. రెండు సంవత్సరాల కాలంలో 5 కాయకల్ప అవార్డును పొందామన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించి న ఆరోగ్య, ఆయూష్ కేంద్రాలు, వైద్యాధికారులకు, ఆరోగ్య కార్యకర్తలకు జిల్లా ఫుడ్ సెఫ్టీ అధికారి స్వాతికి, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ అశ్విన్ కుమార్‌లకు ప్రశంస పత్రాలు అందజేశారు. గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు, హెల్త్ అసిస్టెంట్లకు బీపీ యంత్రాలు, ఆశకార్యకర్తలు యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీ రు మల్లయ్య, ఎంపీటీసీ లలిత, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డీఎంహెచ్‌ఓ మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్యసేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్‌స్థాయి వైద్యం, సీఎం సహాయనిధి నుంచి ఆర్థికసాయం అందించి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం న్యూట్రీషియన్ కిట్లను అందిస్తుందని తెలిపారు. జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడంతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సూపరింటెండెంట్ డాక్టర్ బి.వీరన్న, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ బొక్క మాధవరెడ్డి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్‌లు ముత్యాల సుజాత, ఉప్పు ప్రకాష్, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, ఉపసర్పంచ్ పొడిచేటి కిషన్, విజయలక్ష్మి, హెడ్‌నర్సులు రాణి, సువర్ణ, సుజాత, పద్మ, సైదమ్మ, స్వప్న, సంధ్య, సతీష్, సుమలత,లతీఫ్, రేష్మా, పద్మ, స్వప్న, వెంకటేష్, సత్యనారాయణ, చంద్రయ్య, జగన్మోహన్, నీల దయాకర్, మీర్జా బషీర్‌బేగ్ పలువురు నాయకులు, వైద్య సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ..

యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు, రోగులకు మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, మెడికల్ ఆఫీసర్లు వంశీకృష్ణ, పావని, సూపర్‌వైజర్లు, పీహెచ్‌సీ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ అలివేలు, మండల వైద్యాధికారి చింతకింది కాటంరాజు, కౌన్సిలర్ ఎండీ బాబాషరీఫ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం

మోత్కూరు : ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీ అయినవారికి కేసీఆర్ కిట్‌తో పాటు రూ.13 వేలు అందజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.హేమంత్‌కుమార్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..

తుర్కపల్లి : మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సుధీర్‌రెడ్డి, పలువు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి



రక్తదానం చేస్తున్న యువకులు

మోత్కూరు : రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా బుధవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ, మోత్కూరు మండల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడంలో యువత ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బి.కళ్యాణ్‌చక్రవర్తి, పురుగుల వెంకన్న, నర్సింహ, సత్యనాథ్, కార్యదర్శి మెట్టు మంగేష్, ముప్పా వెంకట్‌రెడ్డి, రవి, ఎస్.ఎన్.చారి, కె.ప్రభాకర్‌రెడ్డి, అనిల్, మత్స్యగిరి, మంజుల, బాలెంల మధు, అశోక్, గుండు ప్రసాద్, మధు, దశరథ, శివ, చంద్రమౌళి, ఉప్పలయ్య, మహేష్, కరుణాకర్, నవీన్ పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి గ్రామంలో దుర్గామాత ఆలయ వార్షికోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ పూజ, హోమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ బాతరాజు సత్యం, ఎంపీటీసీ బోయ ఇందిర, ఉప సర్పంచ్ బోయ లింగస్వామి, వార్డు సభ్యులు అంతటి వేణుకుమార్, నాగేష్, కీర్తన, శేఖర్, లింగస్వామి, నాగరాజు, సుందరయ్య, అలివేలు, దూడల భిక్షం, శేఖర్‌రెడ్డి, బాతరాజు, సాయిలు, సప్పిడి వెంకట్‌రెడ్డి, బీమిడి సదానందరెడ్డి, చీరిక సంజీవరెడ్డి, కడగంచి జనార్దన్, చలమంద రాజు , మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

యాదగిరిగుట్ట రూరల్: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ట్రాఫిక్ సీఐ శివశంకర్ గౌడ్ అన్నారు. బుధవారం హైదరాబాద్-వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై డేంజర్ స్పాట్‌లను గుర్తించి జిగ్ జాగ్ బారెల్స్‌ను, రేడియం స్టిక్కర్స్, బ్లింకర్స్‌లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఐ వరంగల్ బ్రాంచ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాధవి సహకారంతో ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్‌ఐలు రాజు, లక్ష్మీనారాయణ పలువురు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వర్ డౌన్‌తో ఇబ్బందులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని తహసీల్దార్ కార్యా లయంలో బుధవారం సర్వర్ డౌన్‌తో కావడంతో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న పలువురు ఇబ్బందులు పడ్డారు. సర్వర్ డౌన్ కారణంగా ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరుగుతుందని సమస్యను పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

గ్రామ దేవతల ఆలయాల నిర్మాణ పనులకు శంకు స్థాపన

తుర్కపల్లి: మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో పోచమ్మ, ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాల నిర్మాణ దాత పూలపల్లి వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు భూమి పూజ

వలిగొండ : మండలంలోని మొగిలిపాకలో బొడ్రాయి పునః ప్రతిష్ఠాపనకు బుధవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, నరసింహ, భిక్షపతి, జక్కుల శంకరయ్య, మొగిలిపాక రమేష్, విష్ణు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'చెట్ల నరికివేతతో సంబంధం లేదు'

మోత్కూరు : గుండాల మండలం పెద్దపడిశాల గ్రామంలో సర్వే నంబర్ 278లో ఉన్న తుమ్మ, వేప, తాటి, సర్కార్ చెట్ల నరికివేతతో తమకు ఎలాంటి సంబంధం లేదని ఆ గ్రామానికి చెందిన తాటి భిక్షమయ్య, ఆయన భార్య శశిరేఖ, మహ్మద్ ఖలీల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమపై ఎం.డీ.అబ్బాస్ చేసిన ఆరోపణలను ఖండించారు. ప్రస్తుతం అట్టి భూమి కేసు కోర్టు కేసులో ఉందని తెలిపారు.

పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంఈఓ, సర్పంచ్

భువనగిరి : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ఎడ్ల దర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల నందు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, ఎస్‌ఎంసీ చైర్మన్ పిన్నం శ్రీలత పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ వర్కాల రఘురామ్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు పావని, అంగన్‌వాడీ టీచర్ మంగమ్మ, విద్యా వలంటీర్లు నిర్మల, వనిత, రజని తదితరులు ఉన్నారు.

వలిగొండ : మండలంలోని నాగారం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్, సర్పంచ్ తీగెల కిష్టయ్య, ప్రధానోపాధ్యాయులు జయమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, హనుమంతయ్య, లక్ష్మీనర్సింహులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రాన్ని చెందిన రాచమల్ల సైదులు ఇటీవల మృతి చెందాడు. బుధవారం కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.45వేల ఆర్థికసాయంతో పాటు 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, జిల్లాల శేఖరరెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ నర్సింహచారి పాల్గొన్నారు.

రూ.లక్ష ఆర్థికసాయం అందించాలని వినతి

చౌటుప్పల్ : మాదిగ కులవృత్తుల వారికి రూ.లక్ష ఆర్థికసాయం ఇవ్వాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గణేష్, సుదర్శన్, సాలయ్య, అంబాల రాములు, లింగయ్య, నర్సింహ, ధానయ్య పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్య తీసుకోవాలి

భువనగిరి : నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ భువనగిరి నగర శాఖ ఆధ్వర్యంలో బుధవారం డీఈఓ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ అధిక ఫీజు లు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు ప్రవీణ్, విశాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కాల్వపల్లిలో ఆరాధనోత్సవం

రాజాపేట : మండలంలోని కాల్వపల్లి ఆశ్రమంలో బుధవారం ఆరాధనోత్సవ ముగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో మార్కండేయులు, పురుషోత్తం, భక్తులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

ఆత్మకూరు(ఎం): ఐఓసీఎల్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ లోక్‌నాథ్ రావు అన్నారు. బుధవారం మండలంలోని కప్రాయపల్లిలో కృష్ణ కళా ఫిలింగ్ స్టేషన్‌లో ఫ్యూలింగ్ ధ ఫేమస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ దొమ్మేటి నాగరాజు, ఎంపీడీఓ బండారు యాదగిరి, మోత్కూరు ఫైర్‌స్టేషన్ అధికారి సాయి దీపక్, ఎస్ఎన్‌చారి, మేఘారెడ్డి, సామ శ్రీనువాసరెడ్డి, కృష్ణయ్య పాల్గొన్నారు.

పుట్టపాక వాసికి డాక్టరేట్



సుధాకర్

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన గజం సుధాకర్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బుధవారం డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ డాక్టర్ సునీత పర్యవేక్షణలో విద్యా విభాగంలో 'ఇంపాక్ట్ ఆఫ్ కంప్యూటర్ అసిస్టెడ్ ఇన్‌స్ట్రక్షన్ ఆన్ లెర్నింగ్ ఫంక్షనల్ వర్క్స్, ఎక్సరీమెంటల్ ఎమాంగ్ చిల్డ్రన్ విత్ మైల్డ్ ఇంటలెక్చువల్ డిజిబులిటీ' అనే అంశాలపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ అందజేశారని తెలిపారు. ప్రస్తుతం స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఎన్‌ఐఎంహెచ్‌లో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్నారు. సుధాకర్‌కు డాక్టరేట్ రావడంపై కుంటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

నీట్ ఫలితాల్లో సత్తాచాటిన మొరిగాడి మహిత



మహిత

ఆలేరురూరల్ : మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ విద్యాలయంలో పదో తరగతి వరకు చదువుకున్న మొరిగాడి మహిత నీట్ ఫలితాల్లో 507మార్కులు సాధించి సత్తా చాటింది. బుధవారం మహిత తల్లిదండ్రు లు మొరిగాడి మహేష్, శారదా సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిత మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రధానోపాధ్యాయుడు బండి రాజుల శంకర్ , వీఆర్ కాలేజి ప్రిన్సిపల్ అయ్యప్పలకు కృతజ్ఞతలు తెలిపారు.

గూడూరు నారాయణ రెడ్డికి సన్మానం

బీబీనగర్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన గూడూరు నారాయణరెడ్డిని బుధవారం పలువురు బీజేపీ నాయకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, కృష్ణ, శ్రీనివాస్, బస్వలింగం, గోపాల్, సత్తిరెడ్డి, అయిలయ్య, మహేష్, అమర్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.